


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు నచ్చిన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
సంప్రదించుటకు అడ్రస్సు...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 361 | సెప్టెంబర్ 1 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# సేవ పేరుతో రాజకీయ వ్యాపారం చేస్తున్న పెద్ద మనుషులు ఎవరు..?

## ప్రజాసేవా..? సంపాదనా..?
ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించాల్సిన సమయం



సేవ పేరుతో అధికారంలోకి వచ్చి..
ప్రజల నమ్మకన్నీ దోచుకుంటున్నారా?

ప్రజల కష్టార్జిత సంపదను
వ్యక్తిగత సంపదగా మార్చుకుంటున్నారా?

మీ ఓటు విలువైనది..
మోసపోకండి.. ఆలోచించి ఓటు వేయండి!

"దోచుకో.. దాచుకో" రాజకీయాలకు భిన్నంగా..
**సేవే పరమావధిగా నిలిచిన ఒక మహనీయుడి కథ**

**మన దునియా,హైదరాబాద్ డెస్క్:ఆగస్టు 31**

రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు మాటలు గొప్పగా ఉంటాయి.."ప్రజల కోసం.. పేదల కోసం.. నియోజకవర్గ అభివృద్ధి కోసం" అంటూ హామీలు గుప్పిస్తారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ప్రజలు కనిపించకుండా పోతే.. ఆ రాజకీయాన్ని ప్రజాసేవ అనాలా..? లేక స్వార్థ సంపాదనకు మార్గం అనాలా..? ప్రజలారా.. ఒక్కసారి ఆలోచించండి.నిజంగా పేదలపై ప్రేమ ఉంటే..నిస్వార్థ సేవ చేయాలనే సంకల్పం ఉంటే.. తన జీవితానికి, కుటుంబానికి అవసరమైనంత ఉంచుకుని మిగిలిన సంపదను పేదల కోసం వినియోగించే ధైర్యం ఎంతమంది నాయకులకు ఉంది?పేదల కోసం ఒక్క ఉచిత ఆసుపత్రి కట్టగలరా..?తమ పరిధిలోని నియోజకవర్గ ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే.. భారీ హంగులు, ఆర్భాటాలకు ఖర్చు చేసే నిధుల్లో కొంతైనా పేదల కోసం ఎందుకు ఖర్చు చేయకూడదు?ఒక ఉచిత ఆసుపత్రి..ఒక మోడల్ స్కూల్..పేద విద్యార్థుల కోసం ఉచిత విద్యా సదుపాయాలు..ఇలాంటి శాశ్వత కార్యక్రమాలను నిర్మించి ప్రజలకు అంకితం చేసే నాయకులు ఎంతమంది? ప్రజలకు విద్య అందితే వారు ప్రశ్నిస్తారు.. తమ హక్కులు తెలుసుకుంటారు.. తమను పాలించే వారిని నిలదీస్తారు. అందుకే పేదవాడికి విద్య అందకూడదనే ఆలోచన రాజకీయ వ్యవస్థలో ఎక్కడైనా ఉంటే.. అది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.సేవ నుంచి సంపాదన వైపు..

(మిగతా 2వ పేజీలో..)

## ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఫెయిల్.. వెంటనే రాజీనామా చేయాలి: రేవంత్

- ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందన్న రేవంత్‌రెడ్డి
- వెయ్యి రోజులుగా జీతభత్యాలు తీసుకుంటూ కేసీఆర్ బయటకు రాలేదని విమర్శ
- ప్రధాన ప్రతిపక్ష నేత పదవికి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్
- మూసారాంబాగ్‌లో హైలెవల్ వంతెనను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- కేసీఆర్ రాజీనామా కోరుతూ రాష్ట్రవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు

తెలంగాణలో ప్రభుత్వం కాకుండా, ప్రతిపక్షమే తన పాత్ర పోషించడంలో ఘోరంగా విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా విస్మరించారని, అందుకే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని

(మిగతా 2వ పేజీలో..)



## వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు!

**మన దునియా,అమరావతి:ఆగస్టు 31**

మార్కాపురం జిల్లా ప్రజల చిలకాల స్వప్నం సహకార మైంది, వెలిగొండ నీటి ప్రాజెక్టు తొలి దశను సీఎం చంద్ర బాబు నాయుడు ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సోమవారం ఉదయం దోర్నాల మండలం గంటావానిపల్లి వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్



(మిగతా 2వ పేజీలో..)

## నిజామాబాద్ సభలో కల్వకుంట్ల కవిత కంటతడి!

**మన దునియా,నిజామాబాద్ ఆగస్టు 31**

నిజామాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ సభ వేదికపై తన సొంత నియోజకవర్గ ప్రజలను అభిమాను లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సోమవారం నిజామాబాద్‌లో పాంచజన్య సంకల్ప పేరుతో తొలిసారి సభ నిర్వహించిన ఆమె.. బీఆర్ఎస్ పార్టీ, నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించా రు. తాను ఏ తప్పూ చేయ కున్నా జైలులో పెట్టా రని, పార్టీ



(మిగతా 2వ పేజీలో..)

## ఎవరైనా కనిపించ కుండా పోతే తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి: సుప్రీంకోర్టు హెచ్చరిక

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 31**

ఏ వ్యక్తి అయినా కనిపించకుండా పోయినట్లు సమాచారం అందిన వెంటనే వయస్సు, లింగ భేదం లేకుండా తప్పనిసరిగా ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదు చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను స్పష్టంగా ఆదేశించింది. గతంలో తామిచ్చిన ఉత్తర్వుల్లోని 'వ్యక్తి' అనే పదానికి కేవలం పిల్లలు మాత్రమే పరిమితం కాదని, పెద్దలు కూడా అందులోకి వస్తారని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులను తు.చ. తప్పకుండా అమలు చేయని రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. జస్టిస్ అహ్సానుద్దీన్ అమనుల్లా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## నిజామాబాద్ సభలో కల్వకుంట్ల కవిత కంటతడి!

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఇలా చేశారని బీఆర్ ఎస్ పెద్ద నాయకులే అన్నారని తెలిపారు. ఈ సమయంలో ప్రశాంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆయన శకునిలా మ మ్మల్ని విడదీశారని చెప్పారు. భారత రాష్ట్ర సమితి నుంచి తనను సస్పెండ్ చేయడంపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కన్నీళ్లు పెట్టుకున్నా రు. పార్టీ మీద కక్ష తోనే తనను జైలుకు పంపారని బీఆర్ఎస్ పెద్దలే చెప్పారని, ఆ తర్వాత బయటకు గెంటేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కంటతడి పెట్టుకున్నం త మాత్రాన తాను పిరికిదాన్ని కాదని, ఇవి బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీళ్లని కవిత చెప్పారు. ఆడబిడ్డలకు సత్యం గుండెల్లో ఉంటే.. కళ్లలో నుంచి నీళ్లొస్తాయి.. నీతి, ఉన్నోళ్లకు ఒక్కోసారి బాధ ఇలా తన్నుకొస్తుంది అని అన్నారు.కవిత భావోద్వేగానికి గురి కావడంతో సభలో ఉన్న మహిళలు సైతం కన్నీళ్లు పెట్టుకున్నారు. కవిత సీఎం.. సీఎం అంటూ కార్యకర్తలు నినాదా లతో ప్రాంగణం హోరెత్తింది. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదని, గుండెల్లో వచ్చిన బాధతోని తెలంగాణ కు చేయాల్సింది మిగిలుంది కాబట్టి అది ఇందూరు గడ్డ నుంచే మొదలుపెట్టా లని పంతం పట్టి పార్టీ పెట్టినా అని అన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు!

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కృష్ణమ్మకి జలహారతి ఇచ్చి, సారె సమర్పించారు. కృష్ణా జలాలను తలపై చల్లుకున్నారు. అనంతరం వెలిగొండ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం.. జాతికి అంకితం చేశారు. ఆపై నల్లమల సాగర్‌కు నీటిని విడుదల చేశారు. దీంతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడపలో కరవు ప్రాంతాలకు జలకళ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు

## ఎవరైనా కనిపించ కుండా పోతే తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి: సుప్రీంకోర్టు హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

మానవ అక్రమ రవాణా నిరోధం, కానరాకుండా పోయిన వారి ఆచూకీకి సంబంధించిన కేసును సమీక్షిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో మే 22న ఇచ్చిన ఆదేశాల్లో వ్యక్తులు కనిపించకుండా పోతే తక్షణమే కేసు నమోదు చేయాలని పేర్కొనగా, కొన్ని రాష్ట్రాలు 'వ్యక్తి' అంటే కేవలం పిల్లలు మాత్రమేనని భావిస్తూ బాధ్యత నుంచి తప్పుకోవడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది. రాష్ట్రాలు లేవనెత్తిన ఈ అంశం దుర్బుద్ధితో కూడుకున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. సమాచారం అందిన వెంటనే ప్రాథమిక విచారణ పేరుతో కాలయాపన చేయకుండా లేదా బాధితుల కుటుంబ సభ్యులే వెతుక్కోవాలని వదిలేయకుండా, పోలీసు యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగాలని న్యాయస్థానం ఆదేశించింది. వ్యక్తి కానరాకుండా పోయిన ప్రారంభ సమయమే 'గోల్డెన్ అవర్స్' అని, ఆ సమయం లోనే సురక్షితంగా ఆచూకీ కనుగొనే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొంది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమై, ఇప్పటివరకు అఫిడవిట్ దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అక్టోబరు 5న జరిగే తదుపరి విచారణకు వీరంతా వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. అలాగే దేశవ్యాప్తంగా అక్రమ రవాణా నిరోధక విభాగాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని మరియు కనిపించకుండా పోయిన వారి పోర్టళ్లను అనుసంధానించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.



# సేవ పేరుతో రాజకీయ వ్యాపారం చేస్తున్న పెద్ద మనుషులు ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన కొందరు కాలక్రమంలో ఆ ఆశయాలను పక్కనపెట్టి సంపాదన వైపు అడుగులు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల కోసం పనిచేయాల్సిన నాయకులు..తమ చుట్టూ భజనపరులను పెంచుకుంటూ..ప్రజల సమస్యల కంటే తమ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తే.. అది ప్రజాసేవ ఎలా అవుతుంది? "దోచుకో.. దాచుకో" అనే ఆలోచనకు రాజకీయాల్లో స్థానం ఉండాలా..?ఓటు అడిగేటప్పుడు ప్రజలు గుర్తొస్తారు.. తర్వాత..? ఎన్నికల సమయంలో ప్రతి ఇంటి తలుపు తడతారు. ప్రతి ఓటరును ఆప్యాయంగా పలకరిస్తారు. ప్రతి సమస్య తమదేనని చెబుతారు.కానీ ఎన్నికలు పూర్తయ్యాక ఐదేళ్లపాటు అదే ప్రజల సమస్యలు పట్టించుకోని నాయకులు ఎందరో..?ఓటు వేసే ముందు ప్రజలు ఒక్క ప్రశ్న వేసుకోవాలి:"ఈ వ్యక్తి మన ఓటు కోసం వస్తున్నాడా..? లేక మన కోసం నిలబడుతున్నాడా..?"వారి బిడ్డల భవిష్యత్తు కోసం.. ప్రజల బిడ్డల భవిష్యత్తు నాశనం చేయాలా..?తమ పిల్లలకు అత్యుత్తమ విద్య..అత్యుత్తమ వైద్యం..అత్యుత్తమ భవిష్యత్తు..కానీ అదే అవకాశాలు పేద ప్రజల పిల్లలకు అందకుండా చేసే రాజకీయ నాయకత్వం మనకు అవసరమా?ప్రజల పిల్లలు చదువుకుని ఎదగాలి.ప్రశ్నించాలి.తమ హక్కుల కోసం నిలబడాలి.సమాజాన్ని ముందుకు నడిపించాలి.అదే నిజమైన ప్రజాసేవ.ఒక చిన్న కథ.. ఒక పెద్ద సందేశంపెద్దల నుంచి విన్న ఒక కథ.ఒక ఊరిలో ఓ రైతు ఉండేవాడు. కష్టపడి పనిచేసి వందల ఎకరాల భూమిని సంపాదించాడు. తన పిల్లలను ఉన్నతంగా చదివించాడు. వారు విదేశాల్లో స్థిరపడ్డారు.కాలం గడిచింది.ఒకరోజు అనారోగ్యంతో బాధపడుతూ ఒంటరిగా కూర్చున్న ఆ రైతు తన జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నాడు.తన ముందు కనిపించింది.. సంపాదించిన ఆస్తి..పిల్లలకు కల్పించిన భవిష్యత్తు..ఇంతకంటే తన జీవితంలో ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా చేశానా అని ఆలోచించాడు.ఆ ప్రశ్న అతని మనసును కదిలించింది.భార్యతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకున్నాడు."మన కుటుంబానికి అవసరమైన భవిష్యత్తును మనం ఏర్పాటు చేసుకున్నాం. ఇక మిగిలిన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేయాలి. రాజకీయాల్లోకి వస్తే సంపాదన కోసం కాదు.. ప్రజాసేవ కోసం రావాలి. నా జీవితంపై ఎలాంటి మరక ఉండకూడదు. ప్రజల కోసం పనిచేసే అవకాశం నాకు ఇవ్వాలి.. నీ సహకారం కావాలి" అని భార్యను కోరాడు.భార్య కూడా అంగీకరించింది.అప్పటి నుంచి అతని జీవితానికి కొత్త అర్థం వచ్చింది.ప్రజల సమస్యలను తెలుసుకున్నాడు.వారి కష్టాల్లో అండగా నిలిచాడు.తనకు వచ్చిన అవకాశాలను ప్రజల కోసం వినియోగించాడు.రాజకీయాన్ని సంపాదనకు మార్గంగా కాకుండా.. సేవకు వేదికగా మార్చుకున్నాడు.అతని దగ్గర అధికారముండొచ్చు..అవకాశాలుండొచ్చు..సంపాదించే మార్గాలుండొచ్చు..కానీ అతని లక్ష్యం ఒక్కటే.."ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాలి.. ఆస్తుల్లో కాదు."అలాంటి వ్యక్తులే రాజకీయాలకు నిజమైన గౌరవాన్ని తీసుకువస్తారు.నాయకుడిని ఎన్నుకునే ముందు ఒక్కసారి ఆలోచించండిప్రజాస్వామ్యంలో ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదు.అది మన భవిష్యత్తును నిర్ణయించే శక్తి.అందుకే ప్రజలారా..ఆస్తులు కూడబెట్టుకునే నాయకుడు కావాలా..?ప్రజల సమస్యలు పరిష్కరించే నాయకుడు కావాలా..? భజనపరులతో చుట్టుముట్టే నాయకుడు కావాలా..?పజల మధ్య ఉండే నాయకుడు కావాలా..? ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడు కావాలా..?ఐదేళ్లు ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలా..?మీ ప్రాంత సమస్యలను అర్థం చేసుకునే వ్యక్తిని ఎంచుకోండి.మీ కోసం ప్రశ్నించే వ్యక్తిని ఎంచుకోండి.పేదల కన్నీళ్లను అర్థం చేసుకునే వ్యక్తిని ఎంచుకోండి. అధికారం వచ్చినా విలువలను వదులుకోని వ్యక్తిని ఎంచుకోండి.ఎందుకంటే..పదవులు వస్తాయి.. పోతాయి..ఆస్తులు వస్తాయి.. పోతాయి..కానీ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పేరు మాత్రం తరాలు గడిచినా నిలిచిపోతుంది. ఇదే నిజమైన ప్రజాసేవకు నిర్వచనం.

## ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఫెయిల్.. వెంటనే రాజీనామా చేయాలి: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ వద్ద రూ.52 కోట్లతో నిర్మించిన హైలెవల్ వంతెనను ప్రారంభించిన అనంతరం అంబర్‌పేటలో జరిగిన సభలో సీఎం ప్రసంగించారు.గత వెయ్యి రోజులుగా కేసీఆర్ ఎమ్మెల్యేగా జీతం, ఇతర సదుపాయాల రూపంలో రూ.22 కోట్లకు పైగా ప్రజాధనాన్ని తీసుకున్నారని, కానీ ఒక్కరోజు కూడా ప్రజల కోసం బయటకు రాలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "ప్రజల సొమ్మును పందికొక్కులా మెక్కి ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా? వెయ్యి రోజులు ముఖం చాటేసిన ప్రతిపక్ష నేత దేశంలో ఎవరైనా ఉన్నారా?" అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. తాను ఈ వెయ్యి రోజుల్లో ఒక్క గంట కూడా సెలవు తీసుకోలేదని, కేసీఆర్ మాత్రం ఒక్క గంట కూడా ప్రజలకు సమయం కేటాయించలేదని అన్నారు.వెయ్యి రోజులుగా ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సీఎం పిలుపునిచ్చారు. 7వ తేదీన ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకైనా కేసీఆర్ హాజరై ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు. తాను కుటుంబ సభ్యులకు కాకుండా పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇచ్చానని, కేసీఆర్ మాత్రం తన కుటుంబ సభ్యులకే పదవులు కట్టబెట్టారని విమర్శించారు.ఈ సందర్భంగా అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లకు కొత్త లోగోలను



ఆవిష్కరించారు. వ్యవస్థను గాడిన పెట్టామని, ఇకపై పాలన సాఫీగా సాగుతుందని ప్రజలకు రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

సెప్టెంబర్ | మంగళవారం | 1 | 2026



# సింగరేణితో బంధం.. సేవతో స్ఫూర్తి

### గురుమూర్తికి ఘన వీడ్కోలు

**మన దునియా, ఆగస్టు 31,మంచిర్యాల జిల్లా**



సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించిన పశువుల గురుమూర్తి ఉద్యోగ విరమణ సందర్భంగా గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో సోమవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం, సహోద్యోగులు ఆయనను సత్కరించి ఆత్మీయంగా సాగనంపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వో టు జీఎం జీఎల్ ప్రసాద్ హాజరై గురుమూర్తి -- ఉపేంద్ర దంపతులను సత్కరించి, సింగరేణి సంస్థ తరపున జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జీఎల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో సంస్థ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించిన ఉద్యోగి పదవీ విరమణ అనంతరం తనకు నచ్చిన విధంగా జీవితాన్ని ఆస్వాదించవచ్చన్నారు. గురుమూర్తితో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన సేవలను అభినందించారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, పదవీ విరమణ కొత్త జీవితానికి ఆరంభమని పేర్కొంటూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీటీసీ మేనేజర్ టి శ్రీధర్ మాట్లాడుతూ.. సంస్థ ప్రగతికి, ఉద్యోగుల సంక్షేమానికి గురుమూర్తి నాలుగేళ్లుగా అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. అభిప్రాయ భేదాలు వచ్చినా వాటిని మనసులో పెట్టుకోకుండా అందరితో ఆత్మీయంగా మెలగడం ఆయన ప్రత్యేకత అన్నారు.ఫోర్‌మేన్ నుంచి ఇన్‌స్ట్రక్టర్‌గా..గురుమూర్తి కేకే–1 గనిలో ఫోర్‌మేన్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం కేకే–1, ఆర్కే–7 గనుల్లో లోడింగ్ పాయింట్ పర్యవేక్షకుడిగా విధులు నిర్వర్తించారు. కోల్ ఫిల్లింగ్, బాస్కెట్ ఫిల్లింగ్ తదితర పనుల్లో అనుభవం సంపాదించారు. సీనియర్ల మార్గదర్శకత్వంతో స్టాట్యుటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి గ్యాస్ టెస్టింగ్, మైనింగ్ సర్దార్, ఓవర్‌మెన్ అర్హతలు పొందారు. అనంతరం పదోన్నతులు పొందుతూ గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో ఇన్‌స్ట్రక్టర్‌గా సేవలందించారు. 1993లో ఏ వీటీసీలో గ్యాస్ టెస్టింగ్ పరీక్ష ఉత్తీర్ణత సాధించానో.. అదే కేంద్రానికి ఇన్‌స్ట్రక్టర్‌గా తిరిగి రావడం తన ఉద్యోగ జీవితంలో గర్వించదగిన ఘట్టమని గురుమూర్తి తెలిపారు.సింగరేణే మా కుటుంబానికి పునాది' ఉద్యోగ విరమణ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తమ కుటుంబానికి ఉద్యోగంతో పాటు ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పునాది వేసిందన్నారు. సంస్థకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. సింగరేణిలో పాత పద్ధతుల నుంచి ఆధునిక యాంత్రీకరణ వరకు వచ్చిన మార్పులను వివరించారు. ఉత్పత్తితో పాటు కార్మికుల భద్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉత్పత్తి, రక్షణ నాణేనికి ఇరువైపులాంటివని పేర్కొన్నారు. తన ఉద్యోగ జీవితంలో సతీమణి ఉపేంద్ర అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. అధికారులు, సీనియర్లు, సహోద్యోగులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహోద్యోగులు, కుటుంబ సభ్యులు, ఆయన సన్నిహితులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఏబీవీపీ గళం



జ్ఞానం! శీలం!! ఏకత!!!

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ABVP

కరీంనగర్ విభాగ్

రి.నం.ఎస్-385/1949-50

Date :-31-08-2026

శ్రీయుత గౌరవనీయులైన MRO గారికి నమస్కరించి వ్రాయునది

విషయం :- పెండింగ్లో ఉన్న 12 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారు. ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయకపోవడంతో సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి ఏడాది సుమారు 2 లక్షల మంది విద్యార్థులు చదువులకు దూరమై డ్రాపౌట్ కావడం జరుగుతుంది , మరో 4.5 లక్షల మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంవడం జరుగుతుంది . తెలంగాణలో విద్యార్థులు ఉన్నత విద్య కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడటం జరుగుతుంది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ బకాయిలన్నీ చెల్లించడంతో పాటు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడం ఆయన చేతకాని పాలనకు నిదర్శనం" ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ల తెరిచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని. రాష్ట్రంలోని అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలుగా మారుతాయ్ అని తెలియజేస్తున్నాం

భవధియా

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

క్షణం క్షణం మా కణం కణం..భరతమాతకే సమర్పణం



### పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్

**మన దునియా, హుజూరాబాద్ నియోజకవర్గం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడాలని ఏబీవీపీ హుజూరాబాద్ శాఖ డిమాండ్ చేసింది. సోమవారం ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా టౌన్ సెక్రటరీ సాయి చరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. బకాయిలు పేరుకుపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి కళాశాలలకు చెల్లించాలని కోరారు. చదువుకు ఆటంకం కలగొద్దు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు రాకేష్, కుమారస్వామి, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు మణిప్రీతం, కౌశిక్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పాతబస్తీలో వ్యక్తి దారుణ హత్య?

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 31**

హైదరాబాద్ పాతబస్తీలో అర్ధరాత్రి దారుణం చోటుచేసు కుంది. క్షుద్ర పూజలు చేస్తున్నాడనే అనుమానంతో( 55) ఏళ్ల మహబూబ్ అలీ అనే వ్యక్తిని దుండగు లు అతి కిరాతకంగా హత్య చేశారు.ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఈ ఘటన చోటు చేసుకుంది, వట్టేపల్లి, అల్మాస్ హోటల్ సమీపంలో ఉన్న గుంటల్ షా బాబా దర్గా వద్ద అర్ధరాత్రి వేళ ఈ దాడి జరిగి నట్టు తెలుస్తుంది, గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ఉన్నట్టుండి మహబూబ్ అలీపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన రక్తం మడుగులో పడిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ఆయనను ఆసుపత్రికి తరలించారు.అయితే పరిస్థితి విషమించ డంతో చికిత్స పొందు తూ ఆయన ప్రాణా లు కోల్పోయారు. మృత దేహానికి పంచనామా పూర్తి చేసిన అనం తరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందు కున్న ఫలక్‌నుమా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమో దు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఎవరు? ఈ హత్య వెనుక పాత కక్షలు ఉన్నాయా లేదా రాజకీయ విబేధాలు కారణమా అనే కోణంలో విచార ణ జరుపుతున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు స్థానిక సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. పాతబస్తీలో ఒక నాయకుడి దారుణ హత్య జరగడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన కుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అంతర్జాతీయ స్థాయిలో కళలకు, కళాకారులకు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం

### జర్నలిజంలో జాడ క్రాంతి కుమార్ కు జాతీయ పురస్కారం

**మన దునియా, ఆగస్ట్ 31,మంచిర్యాల జిల్లా**




స్థానిక కళలను, కళాకారులను గుర్తించి, వారికి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం గా తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ కృషి చేస్తున్నాయని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని ది సిటీ పార్క్ హోటల్ లో నిర్వహించిన జాతీయ పునస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, జర్నలిస్టులు, వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులను వివిధ పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పలువురికి సొసైటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో జర్నలిస్టుల విభాగంలో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ ఆఫ్ వార్త)కు జాతీయ పురస్కారం --2026ను ప్రదానం చేసి, ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న క్రాంతి కుమార్‌ను పలువురు జర్నలిస్టులు, మిత్రులు, స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేసేలా నిజాలను వెలికితీసి, నిష్పక్షపాత సమాచారాన్ని ప్రజలకు, ప్రభుత్వానికి అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సాహితీ సామ్రాట్ సూరేపల్లి విజయ తో నిర్వాహకులు మాచవరం గౌరీశంకర్, మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మార్కెట్ వ్యాపార సముదాయాల ముందు నాలాల కబ్జాను నియంత్రించండి

### నోడల్ ఆఫీసర్ ఎన్ రాజేశ్వర్ కి వినతి పత్రం అందజేత

### బహుజన్ సమాజ్ పార్టీ

### మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్

**మన దునియా, ఆగస్ట్ 31,మంచిర్యాల జిల్లా**




మందమర్రి మార్కెట్ వ్యాపార సమూదాయాల ముందుగల నాళాలను కబ్జా చేసి దానిపై షెడ్లు నిర్మాణం చేసి కరెంటు తీగలతో ప్రమాదం పొంచి ఉన్న ప్రజారావనకు ఇబ్బంది కలిగిస్తున్న ఇటువంటి నిర్మాణాలను వెంటనే నియంత్రించాలని మందమర్రి నోడల్ అధికారి ఎన్ రాజేశ్వర్ కి వినతిపత్రం సమర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందం.ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో పలుమార్లు మందమర్రి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులకు విద్యుత్ అధికారులకు ఇట్టి విషయమై పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటికీ నోటీసులు ఇచ్చినట్టే ఇచ్చి వాటిని చెత్తబుట్టలో పడేశారన్నారు ఇప్పటికైనా ప్రజా రవాణాకు ప్రజా ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నందున వాటిని వెంటనే తొలగించాలని కోరమన్నారు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు ఎండీ. రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## AIతో ఆవిష్కరణ,13 ఏళ్ల బాలుడికి ఎంపీ ఈటల అభినందనలు

### మొబైల్ కంట్రోల్, వైఫై ఆధారిత ఫ్లాగ్ హోస్టింగ్ వ్యవస్థ రూపకల్పన

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట**



చిన్న వయసులోనే సాంకేతిక ప్రతిభను చాటుకున్న జమ్మికుంటకు చెందిన 13 ఏళ్ల బాలుడు సృష్టి సాయిని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సన్మానించారు. AI సహాయంతో మొబైల్ కంట్రోల్, వైఫై ఆధారిత ఫ్లాగ్ హోస్టింగ్ వ్యవస్థను రూపొందించినందుకు బాలుడిని అభినందించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సాంకేతిక రంగంలో మరిన్ని వినూత్న ఆవిష్కరణలు చేసేలా యువత ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిన్న వయసులోనే సృష్టి సాయి చేసిన ఆవిష్కరణ అభినందనీయమని పేర్కొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పీసీఆర్ ఫౌండేషన్ అండ

**మానస వివాహానికి రూ.5 వేల ఆర్థిక సహాయం**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ;ఆగస్టు 31:**



జన్నారం: పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన బిస్కుల రామన్న--సరోజ దంపతుల కుమార్తె మానస వివాహం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడమే పీసీఆర్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు సాధ్యమైనంత మేరకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పేదల కష్టాల్లో భాగస్వాములమవుతామని తెలిపారు.పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు పీసీఆర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సేవలను పలువురు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్‌కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, చింతల సతీష్, ఇప్ప మహేష్, కుడుకల రాజేందర్, గ్రామస్తులు సుతారి వినయ్ (ఎక్స్ఎంపీటీసీ), కోడూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్ల భూమి రూ.87 కోట్లకేనా.?

**రేవంత్‌కు హరీశ్ రావు లేఖ..!**

**అత్యున్నత న్యాయస్థానం తీర్పును తుంగలో తొక్కిన సర్కార్**

**నిర్ణయం ఉపసంహరించుకోకపోతే మహా పోరాటం**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 31**

నగరం నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.తెలంగాణ సమాజ సంక్షేమాన్ని గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. కమీషన్ల కోసం వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కారుచౌకగా పంపిణీ చేస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఆజామాబాద్ భూముల కేటాయింపు అవకతవకలపై ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక సుదీర్ఘ బహిరంగ లేఖ రాశారు.

**రూ.500 కోట్ల భూమి.. రూ.87 కోట్లకే ప్రైవేటు పరం**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సమీపంలోని అజామాబాద్‌లో ఉన్న ఆయిల్‌ఫెడ్ సంస్థకు చెందిన 3 ఎకరాల 23 గుంటల (15,984 గజాలు) భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే భారీ కుట్ర జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు. ఓపెన్ మార్కెట్‌లో దాదాపు రూ.500 కోట్ల దాకా విలువ చేసే ఈ భూమిని కేవలం రూ.87 కోట్లకే ఒక ప్రైవేట్ వ్యక్తికి అప్పగించేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఆ రూ.87 కోట్లు చెల్లించడానికి ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ, దానిని పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టడం వెనుక ఉన్న అసలు కుంభకోణం ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**అత్యున్నత న్యాయస్థానం తీర్పును తుంగలో తొక్కిన సర్కార్**

గతంలో 1987లో సుప్రీంకోర్టు కూడా ప్రైవేట్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసి, ఆ భూమిపై పూర్తి హక్కు ప్రభుత్వానిదేనని స్పష్టం చేసిందని హరీశ్ రావు గుర్తుచేశారు. తమ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి ప్రైవేటు శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల విలువైన ఈ ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని తెలిపారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులు, మరోవైపు కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలి , అజామాబాద్‌లలో ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం పల్లీలు, బఠానీల్లా దారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**నిర్ణయం ఉపసంహరించుకోకపోతే మహా పోరాటం**

స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఇలాగే ఆస్తులను అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో బడికి, గుడికి, చివరికి స్మశానానికి కూడా స్థలం మిగలదని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి, ఆ భూమికి సంబంధించిన పూర్తి ఫ్రీహోల్డ్ హక్కులను ఆయిల్‌ఫెడ్‌కే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు న్యాయపోరాటంతో పాటు ప్రజా క్షేత్రంలోనూ మహా పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు.



# కాంగ్రెస్ 420 మోసాలపై సమరశంఖం





**సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ పోరుబాట**

**హుజూరాబాద్‌లో సమన్వయ కమిటీ భేటీ.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

**మన దునియా హుజూరాబాద్ నియోజకవర్గం**

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై నాయకులతో కౌశిక్‌రెడ్డి చర్చించారు. కాంగ్రెస్ హామీల వైఫల్యాలను ప్రతి గ్రామం, ప్రతి గడపకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వారం రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు



సమన్వయ కమిటీ సమావేశానికి వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, హుజూరాబాద్, జమ్మికుంట మండలాలతో పాటు హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. నిరసన కార్యక్రమాల కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

# ఆరు గ్యారెంటీలు ఏవీ?

**1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి**

**సెప్టెంబర్ 2న ఖానాపూర్‌లో 'చలో ఖానాపూర్'.. భారీ నిరసనకు పిలుపు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; ఆగస్టు 31:**

ఖానాపూర్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు.

**'చలో ఖానాపూర్'కు పిలుపు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న బుధవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాన్సన్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్నాతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

**420 అడుగుల ఫ్లెక్సీతో నిరసన**

నిరసన కార్యక్రమంలో భాగంగా బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమిటి? వాటిలో ఎన్ని అమలయ్యాయి? ప్రజలకు దక్కాల్సిన ప్రయోజనాలు ఎందుకు అందడం లేదు? అనే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.



**భారీగా తరలిరావాలి**

ఖానాపూర్ నియోజకవర్గం లోని అన్ని మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువత, మహిళలు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'చలో ఖానాపూర్' నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భుక్యా జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు చేపడుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

# ప్రమాదాల్లో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు రూ.3 కోట్ల బీమా అందజేసిన డిజిపి సి. వి. ఆనంద్

**ఒక్కో కుటుంబానికి రూ.కోటి చొప్పున చెక్కుల అందజేత**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 31**

విధి నిర్వహణలో వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు తెలంగాణ డిజిపి సి. వి. ఆనంద్ అండగా నిలిచారు. ముగ్గురు పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున మొత్తం రూ.3 కోట్ల ను సోమవారం డిజిపి కార్యాలయంలో మృతుల కుటుంబ సభ్యులకు బీమా చెక్కులను డిజిపి అందించారు.

**రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి**

శంకర్‌పల్లి పరిధిలో 2025 ఫిబ్రవరి 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో 2018 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వెలిమడ తండా తెల్లపుర జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్తంగి శ్రీనివాస్ మృతి చెందారు. ఆయన తండ్రి ముత్తంగి యాదయ్యకు డిజిపి సి. వి. ఆనంద్ రూ.1 కోటి బీమా చెక్కును అందజేశారు.

**ఇద్దరు సిబ్బంది కూడా..**

నల్లగొండ జిల్లా కనగల్ లో పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 2004 బ్యాచ్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ బోలెపల్లి సైదులు 2025 జూన్ 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ కు చెందిన మరో పోలీసు కానిస్టేబుల్ కె.వెంకటరెడ్డి 2026 మార్చి 10న లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందారు. వెంకట్ రెడ్డి వరంగల్ లోని ఏఆర్పిసిగా హెడ్ క్వార్టర్స్ లో విధిని నిర్వహిస్తుండగా వెనుక నుంచి లారీ తాకడంతో వెంకట్ రెడ్డి మృతి చెందారు. ఈ మృతులందరికీ ఎస్బిఐలో ఇన్సూరెన్స్ అకౌంట్ ఉండటం వలన బ్యాంక్ అధికారులతో సంప్రదించి డిజిపి వీరి కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున బీమా పరిహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు డిజిపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబాల సంక్షేమానికి శాఖ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిజిపి తో పాటు ఎస్‌బీఐ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# గుర్తింపు సంఘం ఏఐటీయూసీ 21వ స్ట్రక్చర్ మీటింగ్.

**మన దునియా, ఆగస్ట్ 31,మంచిర్యాల జిల్లా**

సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, వారి పలు సమస్యల పరిష్కారానికై మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి – ఏఐటీయూసీ) తో 21వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం (స్ట్రక్చర్ మీటింగ్) అత్యంత సౌహార్ద్రపూర్వక వాతావరణంలో జరిగింది. సోమవారం నాడు మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ కీలక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ, సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ, దాగం మల్లేష్, రామకృష్ణపూర్ బ్రాంచ్ సెక్రటరీ, అక్బర్ అలీ ఇతర ముఖ్య నాయకులు పాల్గొని కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు.మందమర్రి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఎదురవుతున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సింగరేణి గుర్తింపు యూనియన్ ప్రతినిధులు 21వ మంత్లీ ఏరియా స్ట్రక్చర్ సమావేశం అజెండా పాయింట్లను ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కి సమర్పించారు.కార్మికుల భద్రత, ఉత్పత్తి ప్రయోజనాల దృష్ట్యా యాజమాన్యం వెంటనే స్పందించి ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.మందమర్రి ఏరియా గనుల్లో సేఫ్టీ మెటీరియల్, డ్రిల్ రాడ్, బిట్లు, రూఫ్ బోల్ట్‌ల కొరత తీర్చక పోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి, కార్మికుల భద్రత తీవ్రంగా దెబ్బతింటోంది. (కెకెఓసి): కన్వేయర్ బెల్ట్‌కు నష్టం వాటిల్లకుండా, అది సజావుగా పనిచేసేందుకు బెల్ట్‌కు ఇరువైపులా పేరుకుపోయిన షేల్ (మట్టి/రాతి) కుప్పలను వెంటనే తొలగించాలి.?ఏరియా స్టోర్స్ (ఏ ఎస్): ఖాళీగా ఉన్న టెండాల్, టెండాల్ సూపర్‌వైజర్, ఎస్కార్ట్ డ్రైవర్, లోడింగ్/అన్‌లోడింగ్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. కంప్యూటర్లు, ముఖ్యమైన రికార్డులు దెబ్బతినకుండా దెబ్బతిన్న ఆస్బెస్టాస్ షీట్లను తీసివేసి ఐరన్ రూఫింగ్ షీట్లను ఏర్పాటు చేయాలి.ఏరియా హాస్పిటల్ డిస్పెన్సరీలో కార్మికులకు సూచించిన అన్ని రకాల మందులను పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలి.ఎస్అండ్ పీసీ డిపార్ట్‌మెంట్: సెక్యూరిటీ గార్డులకు కొత్త యూనిఫాం క్లాత్, షూస్, క్వాలిటీ కిట్లను అందించాలి. నిర్ణీత ప్రాంతాల్లో మొబైల్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు పాత ఫర్నిచర్ స్థానంలో కొత్త కుర్చీలు, టేబుళ్లను వేయాలి. చెక్ పోస్టుల వద్ద పిచ్చి మొక్కలను (బుష్ కటింగ్) శుభ్రం చేయించాలి.మందమర్రి ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్లలో ఖాళీగా ఉన్న ఆఫీస్ అటెండెంట్ పోస్టులను భర్తీ చేయాలి.కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం ఈ సమస్యలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాలని యూనియన్ ప్రతినిధులు కోరారు.జి ఎం, ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ ?యూనియన్ నాయకులు ప్రస్తావించిన సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందించారు,



అర్హత కలిగిన అన్ని పనులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు, ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, సంఘాలు అందించిన సహకారం అభినందనీయమని, భవిష్యత్తులోనూ ఇదే విధమైన సహమతితో ముందుకు సాగాలని జీఎం కోరారు.అలాగే సింగరేణి సంస్థ అభివృద్ధిలోనూ, ఉత్పత్తి ఉత్పాదకత సాధనలోనూ కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. సంస్థ కేవలం ఉత్పత్తి లక్ష్యాలకే పరిమితం కాకుండా, ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి అగ్రతాంబూలం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్.ఓ టు జీఎం (ఎస్ వో టూ జీఎం) జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఈ అండ్ ఎం, బాలాజీ భగవతి ఝ, కే కే గ్రూప్ ఏజెంట్, ఖాదిర్, (ఎస్ కే) గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, కేకే ఓ సి పి, ప్రాజెక్ట్ ఆఫీసర్, రాంబాబు, డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, డీజీఎం (సివిల్) షేక్ మదీనా భాష, డీజీఎం ఏరియా స్టోర్స్,రవీందర్, డి జి ఎం (సర్వే) దేశాయ్, డి వై, సీ ఎం ఓ, ఏ,హెచ్,ఆర్ కె పి, మధు కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ , నాగేశ్వరరావు, వర్క్ షాప్ డివై ఎస్సీ, నరేష్, ఎస్ ఎస్ ఓ(ఎస్ ఒ పి సి) వెంకటేశ్వర రెడ్డి, ఎస్,సి, సి హెచ్ పి, చంద్రమౌళి, ఆర్ ఆర్ టి ఇంచార్జ్, రామ్మోహన్, సీనియర్ పి.ఓ కార్తీక్, యూనియన్ తరపున ఏఐటియుసి, ఏరియా కమిటీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ రాజేశం, ఇతర సీనియర్ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో వేధిస్తే..

**ఊచలు లెక్కపెట్టాల్సిందే!**

**ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడితే కుదరదు**

**బి. సాయి శ్రీ, ఐపీఎస్.. ఏస్పీ.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో**

**తెలంగాణలో ఫేక్ ప్రొఫైల్స్ ఆటకట్టిస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 31**

సోషల్ మీడియాలో కొందరు ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోతున్నారు.

అసలు తామెవరో ఎవరికీ తెలియదన్న ధీమాతో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి ఇతరుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పరిచయం ఉన్న వాళ్ల మీదే కక్ష సాధింపులకు దిగడం, ఆడవాళ్ల ఫొటోలు మార్ఫింగ్ చేయడం, విద్వేషాలు రెచ్చగొడుతూ బూతులు తిట్టడం కొందరికి పెద్ద టైమ్ పాస్ అయిపోయింది. అయితే, నా అసలు పేరు పెట్టలేదు, నా ఫొటో లేదు.. కాబట్టి నేను వేధించినా నన్ను ఎవరూ పట్టుకోలేరు అని గుడ్డిగా నమ్ముతున్న ఆకతాయిల ఆటలను తెలంగాణ సైబర్ పోలీసులు ఎక్కడికక్కడ కట్ చేస్తున్నారు అజ్ఞాతంలో ఉన్నామనుకుని రెచ్చిపోయిన వాళ్లందరినీ ఇప్పుడు కాలర్ పట్టుకుని మరీ కటకటాల వెనక్కి నెడుతున్నారు.

**టెక్నాలజీ సాయంతో రంగంలోకి దిగిన పోలీసులు**

ఇటీవల హైదరాబాద్‌లో ఒక కాలేజీ విద్యార్థి తన క్లాస్‌మేట్ అయిన ఓ అమ్మాయి మీద కోపంతో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేశాడు. ఆమె ఫొటోలను అసభ్యంగా మార్ఫింగ్ చేసి అందులో పోస్ట్ చేయడంతో పాటు ఆమెకు బెదిరింపు మెసేజ్‌లు పంపాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తనను వేధిస్తున్నారని ఆ అమ్మాయి భయపడి సైబర్ పోలీసులను ఆశ్రయించింది. టెక్నాలజీ సాయంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కేవలం కొన్ని గంటల్లోనే ఐపీ అడ్రస్ ద్వారా ఆ ఫేక్ అకౌంట్ ఎక్కడినుంచి ఆపరేట్ అవుతుందో ట్రేస్ చేసి, ఆ కుర్రాడిని ఇంట్లో నుంచి లాక్కొచ్చారు. అలాగే, సోషల్ మీడియాలో ఫేక్ పేర్లతో సెలబ్రిటీలు, మహిళా నాయకుల క్యారెక్టర్‌ను కించపరుస్తూ పోస్టులు పెట్టిన పలువురు ఆకతాయిలను సైతం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వరుసగా అరెస్ట్ చేశారు.

**మీరు ఏ వీపీఎన్ వాడినా ఇట్టే పట్టేసే టెక్నాలజీ**

ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేయగానే మీరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని భ్రమపడొద్దని పోలీసులు తేల్చిచెబుతున్నారు. మీరు వాడే వైఫై, మొబైల్ డేటా, ఫోన్ తాలూకు డివైజ్ ఐడీ అన్నీ పోలీసుల సర్వర్లలో రికార్డ్ అవుతాయి. మీరు ఏ వీపీఎన్ వాడినా ఇట్టే పట్టేసే టెక్నాలజీ ఇప్పుడు పోలీసుల వద్ద ఉంది. ఆన్‌లైన్ వేధింపుల వల్ల పరువు పోయిందన్న బాధను తట్టుకోలేక ఎంతోమంది మహిళలు, అమాయకులు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు పెరుగుతుండటంతో పోలీసులు దీనిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఒక్కసారి ఈ కేసుల్లో అరెస్ట్ అయితే మీ కెరీర్ నాశనం అవ్వడమే. ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ సంహిత ఐటీ యాక్ట్ కింద బెయిల్ కూడా దొరకని కఠినమైన శిక్షలు పడటం ఖాయమని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**బి. సాయి శ్రీ, ఐపీఎస్.. ఏస్పీ.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో**

ఫేక్ అకౌంట్లతో మహిళలను, ఇతరులను వేధిస్తే ఏమాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ముందు.. దాని వల్ల ఎదుటివారి జీవితం ఎంత దెబ్బతింటుందో ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోండి. విద్వేషాలు రెచ్చగొట్టడం, అసభ్యకరమైన కామెంట్లు పెడితే చట్టపరంగా మీ జీవితాలు నాశనం అవుతాయి. ఇక ఆన్‌లైన్‌లో ఎవరైనా ఇలాంటి ఫేక్ ఐడీల ద్వారా వేధింపులకు గురైతే మీరేమీ టెన్షన్ పడొద్దు. వాళ్లకు భయపడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. మీరు ధైర్యంగా ముందుకు వచ్చి వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా మీ దగ్గర్లోని పోలీసులను ఆశ్రయించండి. ఆ ఫేక్ ఐడీల వెనుక ఉన్నదెవరో పట్టుకుని చట్టం ముందు నిలబెట్టి మీకు న్యాయం చేసే బాధ్యత మాది.




# నేటితో ముగియనున్న చేయూత పింఛన్ల దరఖాస్తు గడువు!

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 31**



తెలంగాణలోని నిరుపేదలు, అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘చేయూత పింఛన్ల పథకానికి దరఖాస్తు చేసుకునే సమయం చివరి దశకు చేరుకుంది. నూతన పింఛన్ల కోసం అప్లై చేయడా నికి ప్రభుత్వం నిర్ణయించిన తుది గడువు నేటితో ముగియనుంది. అర్హత ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని లబ్ధిదారు లు వెంటనే తమ వివరాలను సమర్పిం చాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా లక్షలాది మందికి విడతలవారీ గా ఈ పింఛన్లు అందజేసేం దుకు ప్రభుత్వం కసర త్తు పూర్తి చేసింది.ఈ పథకం కింద వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత– గీత కార్మికులతో పాటు ఫైలేరియా, డయాలసిస్, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ కాపీలతో పాటు వైకల్యం లేదా సంబంధిత వైద్య ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జత చేయాల్సి ఉంటుంది. అయితే గతంలోనే ‘ప్రజా పాలన’ లేదా గ్రామ సభల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ కొత్తగా అప్లై చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంకా దరఖాస్తు చేయని అర్హులు వెంటనే తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, వార్డు ఆఫీస్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించవ చ్చు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన జర్మనీ దేశస్థులు!

**మన దునియా,ములుగు జిల్లా:ఆగస్టు 31**



చరిత్రక రామప్ప ఆలయం చరిత్ర ఎంతో గొప్పదని జర్మనీ పర్యాటకులు కొనియాడారు.ఈ మేరకు ఆదివారం సాయంత్రం దేవాలయాన్ని జర్మనీ దేశస్థు లు సందర్శించారు. జర్మనీ దేశానికి చెందిన కేబ్లిజ్ యంగ్, యులి స్టేయింబ్, చీకో స్ట్రాన్ లుసందర్శించారు. జర్మనీ దేశస్థులకు ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు ఈ సందర్భంగా జర్మనీ దేశస్థులు మాట్లడు తూ బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారివెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు, దేవాదాయ,పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## లారీని ఢీకొట్టిన కారు

**డ్రైవర్ సజీవదహనం**

**మన దునియా,విశాఖ జిల్లా:ఆగస్టు 31**

విశాఖ జిల్లా ఆనంద పురం–అనకాపల్లి 16వ నంబరు జాతీ య రహదారిలోని ఆనందపురం–పెందుర్తి సర్వీస్ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం సంభవించింది, గండిగుండం పరిధి సత్తరువు కూడలి వద్ద అర్ధరాత్రి ముందు వెళ్తున్న లారీని కారు బలంగా ఢీకొంది. దీంతో కారు ఇంజిన్‌లో నుంచి మంటలు చెలరేగి క్షణాల్లో వాహనం మొత్తం దగ్ధమైంది. డ్రైవర్ బయటకు రాలేక కారులోనే చిక్కుకుని సజీవ దహనమయ్యాడు.పూర్తిగా కాలిపోయిన కారు: సమాచారం అందుకున్న పోలీసు లు, 108 సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునేలోపే కారు పూర్తిగా కాలిపోయిం ది. ఆనందపురం ఎస్సై శివ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాద సమయంలో కారు నంబర్ ప్లేట్ లారీకి చిక్కుకున్నట్లు గుర్తించారు. దాని ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకు నేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**మన దునియా,ములుగు జిల్లా, మల్లంపల్లి:ఆగస్టు 31**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన అప్రజాస్వామిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. బీజేపీని రాజకీయంగా ఎదుర్కోలేక అల్లరి మూకలతో రాజకీయ పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇలాంటి రాజకీయ హింసను ప్రోత్సహించే సంస్కృతికి కాంగ్రెస్ పార్టీ స్వస్తి పలకాలి. నిత్యం ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఈ దాడిని ఖండించే ధైర్యం చూపుతారా? అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. బీజేపీ కార్యాలయ గేట్లపై నల్లరంగు పూయడం కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోంది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వారి సమస్యల పరిష్కారం కోసం, ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం వినియోగించాలి తప్ప రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించకూడదు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడితే బీజేపీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టబద్ధంగా తీవ్రంగా ప్రతిఘటిస్తుంది. రాజకీయ పార్టీల కార్యాలయాలు, కార్యకర్తలు, ప్రజల భద్రతను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.--- కత్తి హరీష్ గౌడ్ బీజేపీ సీనియర్ నాయకులు

## ఉయిక శిరీష కు న్యాయం చేయాలంటూ కొవ్వొత్తి ర్యాలీ చేసి ఐదు నిమిషాలు మౌనం పాటించారు ఆమెకు న్యాయం చేయాలని డిమైండ్

**చెరుకూరు సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించారు**





**మన దునియా, వాజేడు ,ఆగస్టు 31**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని చౌటుగూడెం గ్రామానికి చెందిన ఉయిక శిరీష హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది ఆమె పట్ల ఆదివాసి నవనిర్మాణ సేన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది శిరీషకు ఆత్మశాంతి చేకూరాలని ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ మండల లోని ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడంలో ఆదివాసి యువత గ్రామస్తులు నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొని కొవ్వొత్తులు చేతబట్టి నివాళులర్పించారు శిరీష మృతి పై సమగ్ర దర్యాప్తు జరిపి ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితులు ఎవరైనా ఉంటే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ర్యాలీ అనంతరం చెరుకూరు సెంటర్లో ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి ఉయికా శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి వారికి జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు మాట్లాడుతూ ఉయిక శిరీష మృతి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ప్రజాస్వామ్య పద్ధతులు మా పోరాటం కొనసాగుతుంది అని అన్నారు

## పోలీస్ ప్రజావాణిలో 34 ఫిర్యాదుల స్వీకరణ

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

పోలీస్ ప్రజావాణిలో సీపీ సాయిచైతన్య 34 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సీపీ సూచించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని ఆయన తెలియజేశారు.




# విద్య వ్యాపారీకరణను అరికట్టాలి

**ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి**
**ఉన్నత విద్యావంతులలో 80% నిరుద్యోగం**
**కార్పొరేట్ విద్యతో మానసిక వికలాంగులు**
**డీటీఎ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

**మన దునియా,కరీంనగర్:ఆగస్టు 31**



విద్యను అంగడి సరుకుగా మార్చే విధానాలను స్వస్తి చెప్పి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డీఎటీఎ) డిమాండ్ చేసింది. కరీంనగర్ లోని తారక హోటల్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.డా.మహమ్మద్ మోహినుద్దీన్ మాట్లాడారు. ?తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది కానీ, నాణ్యమైన ఉచిత విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలతోనే నాణ్యత దొరుకుతుందనే భ్రమలో, ప్రజలు విద్యా వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వల్ల ఉన్నత వర్గాలకే మేలు జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ప్రమాణాలు లేకపోవడం వల్ల ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో 75 శాతం మందికి నైపుణ్యాలు లేక ఉద్యోగాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ?రాష్ట్రంలోని 11 ప్రభుత్వ యూనివర్సిటీల్లో ఉన్న మొత్తం విద్యార్థుల సంఖ్య కంటే, ఒక్క మల్లా రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థలోనే అంతకు పైగా అనగా 75 వేల మందికి పైగా విద్యార్థులు ఉండటం ప్రభుత్వ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది సింగిల్ టీచర్ విద్యాసంస్థలు అరాకొరా సదుపాయాలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 92 వేల పాఠశాలలు మూసి వేయబడ్డాయి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ మొత్తం శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కళాశాలల యాజమాన్యాల గుప్పిట్లో ఉందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులు మానసిక వికలాంగులుగా మారుతున్నరన్నారు. ఉన్నత విద్య అనంతరం 80 శాతం మంది యువకులు నిరుద్యోగులుగా మిగులుతున్నారన్నారు. స్వీడన్, ఫిన్లాన్ లాంటి దేశాలలో మాదిరిగా విద్యా వ్యవస్థ మొత్తం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యాపారీకరణ విధానాలను నిలిపివేసి, అందరికీ సమగ్ర ఉచిత విద్యను అందించే బాధ్యత తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు జి.వెంకటదాసు, డాటా ప్రతినిధి వినాయక్ రెడ్డి, కవి షాయెబ్ ఉల్లా, జర్నలిస్ట్ ఓ.సాంబశివరావు, పెరిక బిక్షపతి, డా.ఎం.ఎన్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృతతో కలిసి ఉంటే సాధించలేనిది ఏది ఉండదు





**మన దునియా,దుగ్గొండి,మల్లంపల్లి:ఆగస్టు 31**

దుగ్గొండి మండలం మల్లంపల్లి మత్స్యపా రీ శ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ అభినందన సభ లో అధ్యక్షత వహించిన తాళ్ల రవీందర్ ముదిరాజ్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పాల్గొన్న వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ ప్రత్యేక ఆహ్వానితులుగా శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఎన్ఆర్ఐ రాష్ట్ర ముదిరాజ్ కన్వీనర్ సభను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భం గా మల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సభ్యులను అభినందించదగిన విషయం ఇదే విధంగా ముదిరాజుల హక్కుల కోసం సంఘ సమస్యల కోసం అందరం ఏకతాటిపై ఉండి మన హక్కుల కోసం పోరాడాలి అప్పుడే సమాజంలో మన జాతికి మంచి గుర్తింపు వస్తుందని అందుకు ప్రతి సభ్యుడు కృషి చేయాలని కోరనైనది ఇప్పుడు ఈ ప్రభుత్వం మే 31 వరకు ప్రమాద బీమా పథకమునూ నిలిపి వేయడమైనది అట్టి విషయమై తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ డిప్యూటీ చైర్మన్ శాసనమండలి నేటి ప్రభుత్వ డిప్యూటీ సీఎం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు దృష్టికి ప్రమాద బీమా గూర్చి వివరించి చెప్పగా అట్టి యొక్క పథకాన్ని కొనసాగించి ప్రమాదంలో చనిపోయిన మత్స్యకార కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా కొనసాగుటకు సహకరించిన పై పెద్దలు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది, అదేవిధంగా పేదల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు ప్రత్యేకంగా ప్రభుత్వానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ పక్షాన కృతజ్ఞతలు తెలుపునైనది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సహకార సంఘ అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శి కి డైరెక్టర్ల నీ శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలుపనైనది,కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు ఓరంగంటి తిరుపతి ముదిరాజు మాజీ మత్స్య సహకార సంఘ అధ్యక్షులు ఈర్ల నరేష్ ముదిరాజ్ మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షులుగా సోడా సమ్మయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు:పాండవుల శ్రీనివాస్ ముదిరాజ్ కార్యదర్శి:ఈర్ల కొమ్మాలు ముదిరాజ్

డైరెక్టర్లు:

సోడా వేణు ముదిరాజ్ ఈర్ల రమేష్ ముదిరాజ్ భూమ నర్సయ్య ముదిరాజ్ ఈర్ల రాజు ముదిరాజ్ లక్క మహేందర్ ముదిరాజ్ మొద్దు వీరన్న ముదిరాజ్ కుల పెద్దలు పాండవుల రామకృష్ణ ముదిరాజ్,ఈర్ల సారయ్య ముదిరాజ్,సోడా శ్రీధర్ ముదిరాజ్,ఈర్ల రాజు చిన్న ముదిరాజ్, తెప్ప సుమన్ ముదిరాజ్,తెప్ప పైడి,భూమ రవి ముదిరాజ్,ఏళ్ల స్వామి ముదిరాజ్,ఈర్ల పెద్ద కొమ్మలు ముదిరాజ్ ,మొద్దు కిషోర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి విడుదలకై ఎమ్మెల్యే భూపతి రెడ్డికి రైతుల వినతి

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. హర్షం వ్యక్తం చేసిన రైతులు**
**సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా ).**

నిజామాబాద్ జిల్లా వరి పంట పొట్టదశలో ఉన్న నేపథ్యంలో పంటకు సాగునీరు అందించెలా కృషి చేయాలని కోరుతూ.. డిచ్ పల్లి మండలం ధర్మారం, మెంట్రాజ్ పల్లి బర్దీపూర్, తాడేం గ్రామాల రైతులు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వరి పైరు పొట్టదశలో ఉందని కావున 15 రోజులకు ఒకసారి న్యాల్కల్ మాసాని చెరువు(అలీసాగర్ ఎత్తిపోతల ద్వార) నుండి సాగునీరు అందించాలని విన్నవించారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడారు.. రైతుల విజ్ఞప్తి మేరకు నీరు అందించాలని, రైతులకు పంట పండించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిత్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, పలువురు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ | మంగళవారం | 1 | 2026


# జవాన్ భూమిపై 'కబ్జా' ఆరోపణలు.. ప్రభుత్వం కదలాలి!







**సీఆర్‌పీఎఫ్ జవాన్ కుటుంబానికి చెందిన 8 ఎకరాల భూమిపై వివాదం**

**అమ్మకుండానే ఇతరుల పేరుపై పట్టా ఎలా చేశారంటూ నేతల ప్రశ్న**

**సర్వే నంబర్ 3193/2 రికార్డులపై సమగ్ర విచారణకు డిమాండ్**

**మైనింగ్ మాఫియా ప్రమేయంపై ఆరోపణలు.. అధికారుల తీరుపై అనుమానాలు**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి న్యాయం కోసం విజ్ఞప్తి**

**మన దునియా,నల్లబెల్లి,బోలోని పల్లి: ఆగస్టు 31 నల్లబెల్లి:**

దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ జవాన్ తిప్పని సుధాకర్ కుటుంబానికి చెందిన భూమిపై వివాదం తీవ్ర చర్చకు దారితీస్తోంది. నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, ఆయన సోదరుడు తిప్పని శ్రీనివాస్‌కు చెందిన మొత్తం 8 ఎకరాల భూమిని తమ అనుమతి లేకుండానే ఇతరుల పేరుపై పట్టా చేశారనే ఆరోపణలు వెలువడ్డాయి.రామచంద్రాపురం శివారులోని సోమ్లా తండా ప్రాంతంలో ఉన్న పాత సర్వే నంబర్ 3193, ఖాతా నంబర్ 282 భూమికి సంబంధించి ఈ వివాదం నెలకొంది. భూమి యజమానులు విక్రయించకుండానే క్యాతం ప్రవీణ్ పేరుపై రెవెన్యూ రికార్డుల్లో ఎలా నమోదు చేశారన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఈ వ్యవహారంపై అణగారిన వర్గాల వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నేల్ మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర



ఉపాధ్యక్షులు, సామాజికవేత్త ఆకుల సాంబారావు స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. సర్వే నంబర్ 3193/2, ఖాతా నంబర్ 1539లో జరిగిన నమోదులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అవకతవకలు తేలితే సంబంధిత పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే క్యాతం ప్రవీణ్‌తో పాటు మార్త సదానందం, మార్త నిరంజన్పై వచ్చిన ఆరోపణలను కూడా అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. "దేశానికి సేవ చేస్తున్న జవాన్ భూమికే రక్షణ లేకపోతే.. సామాన్య రైతు పరిస్థితి ఏమిటి?" అని వారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో చెరుకూరు గ్రామ సమస్యలపై వినతిపత్రం










**మన దునియా, వాజేడు ఆగస్టు 31**

వాజేడు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చెరుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని రేగులపాడు మోత్కులగూడెం బయ్యారం కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు ఈ మేరకు గ్రామస్తులు కలిసి ఎంపీడీవో గారికి వినతి పత్రం సమర్పించారు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తాగునీరు బోరు పంపు సమస్యలను వినతిపత్రంలో వివరించారు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు చెరుకూరు గ్రామంలో గత మూడు నెలలుగా పని చేయని వీధిలైట్లను పునరుద్ధరించాలని మోత్కులగూడెం వాటర్ ట్యాంక్ ద్వారా తాగునీరు సరఫరాను పునరుద్ధరించాలని కోరారు గ్రామంలో పాడైన బోరు పంపులను గుర్తించి మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు శ్రీరామ ఫర్టిలైజర్ షాపు నుంచి వెళ్లే సిసి రోడ్డు చివర అవసరమైన డ్రైనేజీ తూములను ఏర్పాటు చేయాలని కోరారు చెరుకూరు సెంటర్లో పాఠశాల ముందు భాగంలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విషపురుగులు పెరుగుతున్నాయని ప్రజలు మరియు విద్యార్థులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో మురుగు కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం చెత్తను తొలగించడం ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లడం దోమలు మరియు విషపురుగులను నివారణకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు అదే విధంగా వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి నీరు చక్రమంగా వెళ్లేలా డ్రైనేజీ సౌకర్యాల ఏర్పాటు చేయాలని విద్యుత్ తీగలను అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి తొలగించాలని కోరారు




గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న పాడుబడిన బావులను గుర్తించి అవసరమైన భద్రత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

## రాజుపేట లో మెగా రక్తదాన శిబిరం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**మన దునియా, వాజేడు ,ఆగస్టు 31**




ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట రైతు వేదికలో సోమవారం నేస్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు శిబిరంలో ఏటూరునాగారం ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించారు రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు రక్తదానం చేసిన దాతలకు మంగపేట మండలం శ్రేయ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు ఈ శిబిరం ఏర్పాటుకు తుమ్మల బెనర్జీ కొమరం డాక్టర్ సుమతి మోహన్ బొప్పన జ్యోతి ఎల్లబోయిన రాకేష్ తదితరులు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా నేస్తం సేవా ట్రస్ట్ ప్రతినిధి అమిత్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చు అని ప్రతి ఒక్కరూ రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నేస్తం సేవా ట్రస్ట్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రేయ ద ఉద్యోగుల సంక్షేమ సంఘం సంక్షేమం సంఘం అధ్యక్షులు గొప్ప సమ్మ రావ్ ప్రధాన కార్యదర్శి సెంచయ్య ఏటూర్ నాగారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నిర్మల మురళి వైష్ణవ్ అటెండర్ సంపత్ జై భీమ్ రామ్మోహన్ మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జానపట్ల జయరాజ్ గద్దం ప్రశాంత్ ఉగ్గ మల్ల గణేష్ బోడ ప్రవీణ్ స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**మన దునియా,,ఆగస్టు 31, మంచిర్యాల జిల్లా**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1970 – 1971 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థల సమ్మేళనం కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రులందరు పరస్పరం ఆలింగణం చేసుకుని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్బంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాద్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాద్యాయులు టి. రాజిరెడ్డి,పి.మల్లారెడ్డి, పూర్వపు విద్యార్థులు చేతి ధర్మయ్య,జి శంకర్, గోలి రమణయ్య,పులి కిషన్ రెడ్డి,కే ధనుంజయ రెడ్డి,పి రామ్ రెడ్డి,పి లింగయ్య,చందన్ రావు, ఆగా రెడ్డి,కే వెంకటయ్య, శివయ్య,కే వేమారెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# నాడు నేడు ప్రతినిధి పై తోక పత్రిక విలేకరుల దుష్ప్రచారం

**గత మూడు ఆరు నెలల క్రితం రోడ్డెక్కి మేము విలేకరులమని తగిలించుకున్న తోక పత్రికలు**

**గత కొన్ని రోజులుగా భూ కబ్జాదారుణ్ణి శిక్షించాలని నాడు నేడు పత్రిక వరుస కథనాలు**

**నాడు నేడు కథనాలపై తోక పత్రిక విలేకరులకు ఎందుకింత ఉలిక్కిపాటు..?**

**భూ అక్రమార్కులకు,అసైన్డ్ భూములకు,అధికారులకు తోక పత్రిక విలేకరులకు సంబంధమేమిటి..?**

**ఈ విషయం పై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీయాలని కోరుతున్న ప్రజలు**

**మన దునియా,శాయంపేట:ఆగస్టు 31**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సీతకుంట భూ ఆక్రమణ వ్యవహారంపై,దోషిని శిక్షించాలని గత కొన్ని రోజులుగా నాడు నేడు పత్రిక వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం జిల్లా వ్యాప్తంగా తెలిసినవిషయమే.ప్రభుత్వ భూముల పరిరక్షణ,భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని" నాడు నేడు" కథనాల ద్వారా అధికారులను ప్రశ్నిస్తోంది.అదే సమయంలో పెద్దకోడేపాక అసైన్డ్ భూముల అంశం కూడా వెలుగులోకి రావడంతో భూ వ్యవహారాలపై మరిన్ని ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ అంశాలపై వరుస కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో గత మూడు--ఆరు నెలల క్రితం రోడ్డెక్కి తోక పత్రికలు తగిలించుకొని విలేకరులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు నాడు నేడు ప్రతినిధిపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కథనాలపై తోక పత్రికా విలేకర్లకు ఎందుకింత ఉలిక్కిపాటు...?

ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములపై ప్రశ్నిస్తే ఎందుకు కొందరు తోక పత్రికా విలేకర్లు ఉలిక్కి పడుతున్నారు...?సీతకుంట భూ వ్యవహారంపై వరుస కథనాలు రాస్తే అభ్యంతరం ఏమిటి..?నాడు నేడు కథనాల్లో వాస్తవం లేదా..?అసలు విషయాన్ని పక్కనపెట్టి విలేకరిపై దుష్ప్రచారం చేయడం వెనుక కారణమేమిటన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.

భూ అక్రమార్కులకు,అసైన్డ్ భూములకు,అధికారులకు తోక పత్రిక విలేకరులకు సంబంధమేమిటి....?

భూ ఆక్రమణలు,అసైన్డ్ భూముల వ్యవహారాలు,ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటి అంశాలపై ప్రశ్నలు వచ్చిన ప్రతిసారీ కొందరు ఎందుకు ముందుకు వస్తున్నారు...?భూ అక్రమార్కులకు,అసైన్డ్ భూములకు, సంబంధిత అధికారులకు,తమను తాము విలేకరులుగా చెప్పుకునే కొందరికి మధ్య ఏమైనా సంబంధం ఉందా..? లేక నాడు నేడు కథనాలను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందా..?అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ఇవి కేవలం ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలైతే.. సంబంధిత వ్యక్తులు వాటిని ఆధారాలతో నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది.భూ వ్యవహారాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయడంతో పాటు,నాడు నేడు కథనాల్లో తప్పులుంటే వాస్తవాలను ప్రజల ముందుంచాలని పలువురు కోరుతున్నారు.భూములపై ప్రశ్నలు లేవనెత్తుతున్న సమయంలోనే నాడు నేడు ప్రతినిధిపై వ్యక్తిగత దుష్ప్రచారం తెరపైకి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూములపై ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన సమయంలో విలేకరిపై ఆరోపణలు చేయడం ద్వారా అసలు సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నమా..?నాడు నేడు ప్రతినిధి పై దుష్ప్రచారంతో అసలు లక్ష్యం ఏమిటి...?అన్న చర్చ కూడా జరుగుతోంది.ప్రశ్నలకు సమాధానం చెప్పాలి,వార్తను ఖండించాలంటే ఆధారాలు చూపాలి కానీ దుష్ప్రచారంతో భూ సమస్యలను మరుగున పడేయడం సాధ్యం కాదని అంటున్న మండల ప్రజలు.

ఈ విషయం పై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీయాలని కోరుతున్న ప్రజలు.

సీతకుంట భూ వ్యవహారం, పెద్దకోడేపాక అసైన్డ్ భూముల అంశం ఈ వ్యవహారాలపై వెలువడుతున్న కథనాలు,వాటికి సంబంధించి కొందరు చేస్తున్న ప్రచారం వంటి అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రత్యేకంగా నాడు నేడు కథనాలపై కొందరు ఎందుకు స్పందిస్తున్నారు...?వారి వెనుక ఎవరైనా ఉన్నారా..?భూ వ్యవహారాలపై వారి ఆసక్తికి కారణమేమిటి..? వంటి అంశాలపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమగ్రంగా ఆరా తీసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు.వాటిపై ప్రశ్నించడం, అధికారుల నుంచి సమాధానాలు కోరడం జర్నలిజంలో భాగమే. కథనాల్లో తప్పులుంటే చట్టబద్ధంగా ఖండించే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉంది.కానీ విలేకరిపై దుష్ప్రచారం చేయడం ద్వారా సీతకుంట భూ వ్యవహారం ప్రశ్నలు మాత్రం మరుగున పడవు.భూముల రికార్డులు ఏమి చెబుతున్నాయి..? ఆక్రమణలు జరిగాయా..?అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు..?అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సిందే. భూ వ్యవహారాలపై ప్రశ్నలు కొనసాగుతాయి.జెర్నలిజం అంటే అర్థం తెలియని తోక పత్రక విలేకర్లు దుష్ప్రచారం చేసినంత మాత్రాన భూములపై ప్రశ్నలు ఆగవు. సమాధానాలు చెప్పాల్సింది మాత్రం సంబంధిత అధికారులే.



# నిజామాబాద్ కేంద్ర కారాగారంలో భద్రతా ఏర్పాట్లపై క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమీషనర్





**సెక్యూరిటీ రివ్యూ మీటింగ్‌లో భద్రతా చర్యలు , సీసీ కెమెరాలు , ప్రహరీ గోడ , బందోబస్తు , హాస్పిటల్ , డీ-అడిక్షన్ సెంటర్‌లపై సమీక్ష**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

నిజామాబాద్ కేంద్ర కారాగారంలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడం , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో భాగంగా నిర్వహించిన సెక్యూరిటీ రివ్యూ మీటింగ్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పాల్గొని కేంద్ర కారాగారంలోని భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర కారాగారంలో ప్రస్తుతం అమలులో ఉన్న భద్రతా విధానాలు , బందోబస్తు నిర్వహణ , సిబ్బంది విధుల కేటాయింపు , ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.జైలు భద్రత విషయంలో ప్రతి అధికారి , సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని , విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.సీసీ కెమెరాల పనితీరుపై పరిశీలన కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు పరిసర ప్రాంతాలు , ప్రధాన ప్రవేశ ద్వారాలు , కీలక ప్రదేశాలు నిరంతరం కెమెరాల నిఘాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా వాటి నిర్వహణ , రికార్డింగ్ వ్యవస్థ , పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రహరీ గోడ, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన కేంద్ర కారాగారం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ భద్రతను కూడా కమిషనర్ పరిశీలించారు. ప్రహరీ గోడ వద్ద ఎలాంటి భద్రతా లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జైలు వద్ద విధులు నిర్వహిస్తున్న బందోబస్తు సిబ్బంది అప్రమత్తత , విధుల నిర్వహణ , పహారా విధానాలను సమీక్షించారు. హాస్పిటల్, డీ-అడిక్షన్ సెంటర్ పరిశీలన కేంద్ర కారాగారంలోని హాస్పిటల్ మరియు డీ-అడిక్షన్ సెంటర్లను కూడా పోలీస్ కమిషనర్ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న వైద్య సేవలు , భద్రతా ఏర్పాట్లు , సిబ్బంది పర్యవేక్షణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స





పొందుతున్న వారికి భద్రతతో పాటు అవసరమైన సేవలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అప్రమత్తతే ప్రధాన లక్ష్యం కేంద్ర కారాగారం అత్యంత కీలకమైన భద్రతా ప్రదేశమని , అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని తెలిపారు. జైలు అధికారులు , పోలీస్ శాఖ మరియు భద్రతా సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తే భద్రతను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర కారాగారం భద్రత , సీసీ కెమెరాల పర్యవేక్షణ , ప్రహరీ గోడ భద్రత , బందోబస్తు , హాస్పిటల్, డీ-అడిక్షన్ సెంటర్ తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్షించి, అవసరమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జైల్ సూపర్నెంట్ శ్రీ పి అశోక్ కుమార్ , డిప్యూటీ జైలర్ మన్మధరావు , జైలర్లు తిరుమలరెడ్డి , శ్రీ శ్రీనివాస్ రెడ్డి , రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) శ్రీ ధరణి కుమార్ , మెడికల్ ఆఫీసర్ సా్రమాట్ 6 టౌన్ ఎస్ఐ సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిజామాబాద్ జిల్లాకు చేరుకున్న టీఆర్?ఎస్? అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.






తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్ జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బైక్?ర్యాలీ నిర్వహించారు. కవిత, పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో బహిరంగ సభ.. మాధవనగర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. నగరంలోని ఓల్డ్? కలెక్టరేట్? గ్రౌండ్?లో బహిరంగ సభకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా టీఆర్?ఎస్? శ్రేణులు భారీ ఎత్తున జనసమీకరణ చేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కవిత గతంలో పేర్కొన్నారు. 'పాంచజన్యం' పేరుతో ఐదు పథకాలను ఆమె నిజామాబాద్ జిల్లా వేదికగా ప్రకటించనున్నారు.

బోర్గం భారీగా ర్యాలీతో వస్తున్న కవిత, తోపులాట, విధులు నిర్వహిస్తున్న,ముగ్గురు నుండి పర్స్ దొంగలించిన యువకుడు బాధితులు పోలీస్ స్టేషన్లో , ఫిర్యాదు. నిధుడిని పోలీసులకు అప్పగించారు. ఓ రిపోర్టర్ వార్త కవరేజ్ చేస్తుండగా వెనుక నుండి వచ్చి దొంగ దొంగతనం జరిగినట్లు. అక్కడే ఉన్న అక్కడే ఉన్న కానిస్టేబుల్. విధులు నిర్వహిస్తుండగా. కానిస్టేబుల్. నుండి డబ్బులు మాయం చేసిన దొంగ. డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్, ఆధార్ కార్డు. పోస్టల్ ఏటీఎం కార్డ్ దొంగిలించడంతో. ఆ రిపోర్టర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా దొరికినచో వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.. ఎలాగైనా బాధితులకు న్యాయం చేయాల్సిందిగా వారు కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com